


ఇస్రో సందర్శనకు విద్యార్థిని ఎంపిక

3

ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం । 27 । అక్టోబరు । 2025 పేజీలు 4

# అమ్మ నిర్ణయం అందలం ఎక్కించింది..



## అమెరికాలో సాఫ్ట్ వేర్ కొలువు చేస్తున్న కుమారుడు శంకర్

అప్పుడు పొలం పనికి సూట్ కాదని.. బడికి పంపిన మాతృమూర్తి

తన సంపాదనలో కొంత సేవా కార్యక్రమాలకు ..

నేడు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్న సలావత్

స్ఫూర్తి నిచ్చిన శివన్న సావాసం

ఇది రామరెడ్డి మండలం రెడ్డిపేట తండా కుర్రాడి విజయగాథ

2





# అమ్మ నిర్ణయం.. అందలం ఎక్కించింది..



## అమెరికాలో సాఫ్ట్ వేర్ కొలువు చేస్తున్న కుమారుడు శంకర్

## అప్పుడు పొలం పనికి సూట్ కాడని.. బడికి పంపిన మాతృమూర్తి

## తన సంపాదనలో కొంత సేవా కార్యక్రమాలకు ..

## నేడు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్న సలావత్

## స్ఫూర్తి నిచ్చిన శివన్న సావాసం

## ఇదీ రామరెడ్డి మండలం రెడ్డిపేట తండా కుర్రాడి విజయగాథ







కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 26. (ప్రజాజ్యోతి) ఎవరైనా కష్టపడే చదివి డబ్బు సంపాదించి తన కుటుంబం తరతరాలు తిన్న తరగని ఆస్తిని సంపాదించడమే ధ్యేయంగా పెట్టుకునే ఈ రోజుల్లో తన సంపాదించే దాంట్లో సైతం నలుగురికి సహాయం చేయాలని ఉద్దేశంతో శంకర్ తన ప్రయాణాన్ని ప్రారంభించారు. విద్య, కృషి, పట్టుదల ఒక జీవితాన్ని మాత్రమే కాకుండా సమాజంలోని ఇతరుల జీవితాన్ని కూడా ఎలా మార్చగలదో శంకర్ సలావత్ కథ ఒక ఉదాహరణగా నిలుస్తుంది. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలోని రెడ్డిపేట తాండాలో ఒక సాధారణ చిన్న వ్యవసాయ కుటుంబంలో జన్మించిన శంకర్ తన తొలినాళ్ళలో గేదెలను మేపుతూ గడిపాడు, నేడు అతను అమెరికా లో సాఫ్టవేర్ ఇంజినీర్, ప్రపంచ కమ్యూనిటీ నాయకుడిగా సేవలందిస్తూ పలువురికి స్ఫూర్తిగా నిలుస్తున్నాడు అంటే ఎవరు నమ్మరు. గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంతో పాటు విదేశాలలో విద్య, ఆరోగ్య సంరక్షణ, సంస్కృతి, సంక్షేమానికి లక్షలలో విరాళం ఇచ్చాడు. రెడ్డిపేట తండాకు చెందిన నిరుపేద రైతు దంపతులైన కిషన్ నాయక్, పంగి బాయి సలావత్ల ఏడుగురు సంతానంలో శంకర్ ఐదవవాడు, కష్టపడి పనిచేసే తండ్రి పశువులు, వ్యవసాయ పనులు చేసుకొనేవారు, అతని తల్లి సీజన్లో కూరగాయల బుట్టతో ప్రతిరోజూ దాదాపు 3 కిలోమీటర్లు నడిచేది, వారానికి కేవలం 200 నుండి 300 రూపాయలు సంపాదించేవారు. తన కొడుకు శంకర్ పశువులు, వ్యవసాయ పనులకు పనికి రాడు అని నమ్మి అతని తల్లి వారి జీవితాన్ని మార్చే నిర్ణయం తీసుకుంది. పొలాల్లోకి వెళ్లడానికి బదులుగా అతన్ని పాఠశాలకు పంపాలనే సంకల్పంతో అతడిని చదువుకు పరిచయం చేశారు. ఆ ఒక్క దార్శనికత శంకర్ జీవితాన్నే మార్చివేసింది, అది ఈ రోజు చాలా మందికి స్ఫూర్తినిస్తుంది.

### విద్యా విలువలను అర్థం చేసుకున్న శంకర్

విద్య విలువను అర్థం చేసుకున్న శంకర్, తన తమ్ముడు శ్రీనుకు మార్గనిర్దేశం చేశాడు. అతను 12 సంవత్సరాల వయస్సులో 4 వ తరగతి నుండి ఆలస్యంగా పాఠశాలకు వెళ్లాడు, అలస్యం అయినప్పటికీ, శ్రీను కష్టపడి చదివి విద్యలో మెరిశాడు, ఏపీ ఆర్ ఎస్ పోచంపాడ్ ప్రవేశ పరీక్షలో టాప్ -10 ర్యాంక్ను సాధించాడు. 2005 లో, పదవ తరగతిలో లో 600 కు 542 మార్కులు సాధించాడు. తరువాత అతను హైదరాబాద్ లో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ కోర్సులో చేరాడు.

### గివింగ్ బ్యాక్ టు సొసైటీ:

దాతృత్వంలో 25 లక్షలకు పైగా విరాళాలు శంకర్ ఆయన మూలాలను విలువలను మరచిపోలేదు, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, ఇతర ప్రాంతాల్లో ఆయన అందించిన విరాళాలు ఆయన సేవా హృదయాన్ని సూచిస్తున్నాయి.

### దేవాలయ నిర్మాణం, పునరుద్ధరణ కు 2.25 లక్షలు:

రెడ్డిపేటలోని హనుమాన్, జగదాంబ, సేవాలాల్ దేవాలయాల నిర్మాణం పునరుద్ధరణ.సబ్లిపూర్, కామారెడ్డి, బార్వాద్ తాండా (వికారాబాద్) గ్రామంలోని దేవాలయ నిర్మాణాలకు సైతం విరాళాలు ఇచ్చారు.

### విద్యా ఫీజులు, స్థానిక పాఠశాలకు మద్దతు 3.4 లక్షలు:

రెడ్డిపెట్ తండా, తెలంగాణ లోని ఇతర ప్రాంతాల్లో స్కూల్ ప్రొజెక్టర్లు, ప్రింటర్లు, వాటర్ ఫిల్టర్లు ఇవ్వడంబీ గ్రామీణ పాఠశాలలకు ఆట సామగ్రి, యాక్టివిటీ టూల్స్, ఆకాంక్ష కలిగిన అథ్లెట్లకు మద్దతు, పేద మెడికల్ విద్యార్థులకు సహాయం, ఇంజనీర్ విద్యార్థుల ఫీజులు, మెంటారింగ్, కమ్యూనిటీ నాన్ ప్రాఫిట్ సంస్థలకు సపోర్ట్ మొదలైన వాటికి సహాయ సహకారాలను అందిస్తున్నారు.

### మార్గదర్శకత్వం, విద్య దృష్టి పెట్టడానికి ఉపాధ్యాయులు, అటవీ శాఖ అధికారి కారణం.

చిన్నప్పటి నుంచీ, శంకర్ సలావత్ తన గ్రామంలో తన చుట్టూ ఉన్న ప్రజల నుండి ప్రేరణ పొందాడు. తనకు ఆదర్శంగా నిలిచిన వారిలో శివన్న ఒకరు, ఆయనను వారి తండాలో బీటెక్ సేవ్యా అని ఆప్యాయంగా పిలిచేవారు. ఆయన వారి తాండా నుండి వచ్చిన మొదటి ఇంజనీర్, హాస్టల్ విరామ సమయంలో శంకర్ అతనితో గడిపేవాడు, అతని భవిష్యత్తును రూపొందించడంలో సహాయపడే విలువైన మార్గదర్శకత్వం ప్రేరణను ఆయననుండి పొందాడు.

మరొకరీ ప్రభావం అతని కజిన్ సోదరుడు, మోతిరామ్, ( డీలర్ మోతిరామ్ ) అని ప్రసిద్ధి చెందాడు, అతను స్థానిక రాజకీయాల్లో చురుకుగా ఉండేవాడు, తరచుగా గ్రామం అభివృద్ధి కొరకు మాట్లాడేవాడు. ఈ ప్రారంభ సంబంధాలు శంకర్ లో విద్య, బీద ప్రజలకు సేవ, సమాజ సామాజిక సాధికారతకు అంకితమైన జీవితానికి బీజాలు వేసాయి. తన విద్యా ప్రయాణంలో, శంకర్ స్ఫూర్తిదాయకమైన మార్గదర్శకులు, నమ్మకమైన స్నేహితులచే మార్గనిర్దేశం చేయబడ్డాడు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ప్రభాకర్ రావు రెడ్డిపేట , తాండా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడుగా చేస్తూ శంకరను ప్రోత్సహించేవాడు.

### ఉన్నత విద్యభ్యాసం: సోషల్ వెల్ఫేర్ హాస్టల్, రామాయంపేట, మెదక్ లలో కొనసాగించాడు.

ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ ఆర్మూర్, నిజామాబాద్ చదువుకుంటున్న సమయంలో అక్కడ గణిత అధ్యాపకుడి ప్రేరణ నరేంధర్ రెడ్డి, సన్నిహితులు హుల్యా (ఉపాధ్యాయుడు), అంబర్సింగ్ మద్దతు (ఫారెస్ట్ ఆఫీసర్), హైదరాబాదులోని తుకారం అనే స్నేహితుడు, ఎస్ సి ఎన్ ఐ ఎస్ టి, జేఎన్టీయూ, ( ఎన్నారై, యు ఎస్ ఏ ) ( హెచ్ ఆర్ ఐ ఓ సి ఎల్ ) ( ఎన్నారై, యుఎస్ఏ ) గ్రూప్ అధ్యయనాలు ద్వారా బలమైన స్నేహాలను ఏర్పరచుకున్నారు. ఆయన 2004 లో హైదరాబాద్లోని ఈసీఐఎల్ లో ఇంజనీరింగ్ ఆఫీసర్గా తన కెరీర్ను ప్రారంభించారు. ఆయన గురువు, కుటుంబ స్నేహితుడు అయిన మోహన్సింగ్ చావన్ ( సీనియర్ డిజిఎం, ఈసీఐఎల్ ) మార్గదర్శకత్వం, ఆయన బావమరిది పూల్సింగ్ భూక్య ( ఎన్నారై, యుఎస్ఏ ) మద్దతుతో, తరువాత మెరుగైన అవకాశాలు ప్రపంచవ్యాప్త గుర్తింపు కోసం అమెరికాకు వెళ్లాడు శంకర్.



### విద్యతో అసాధ్యాలు సుసాధ్యం : శంకర్

విద్య అసాధ్యాలను సుసాధ్యం చేస్తుంది. మీ స్వంత జీవన నాణ్యతను మెరుగుపరచుకోవడానికి మాత్రమే కాకుండా, సమాజానికి సహాయం చేయడానికి కూడా ఉపయోగించండి, మనలో ప్రతి ఒక్కరికీ మెరుగైన భవిష్యత్తును సృష్టించే శక్తి ఉంది. భారతదేశం వంటి దేశంలో జన్మించడం మన అదృష్టం, ఇక్కడ విద్య ఎల్లప్పుడూ విలువలు, గౌరవం, 'సంస్కారం'తో ముడిపడి ఉంటుంది. మన మాతృభూమి కంటే మరే ఇతర భూమి గొప్పది కాదు, దాని ప్రతిరూపాన్ని మనం రక్షించుకోవాలి. విలువలు, వినయంతో పాతుకుపోయిన స్థిర జీవితాన్ని గడపండి, ధర్మాన్ని అనుసరించడంలో, మీ విధిని నిజాయితీగా నిర్వర్తించి జీవితంలో నమ్మకం ఉంచాలని శంకర్ పేర్కొన్నారు.

## చెరువులో దూకి యువకుడి ఆత్మహత్య.




భిక్కనూరు అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి)
భిక్కనూరు మండలం రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన మల్లాని రమేష్ అదే గ్రామానికి చెందిన అనితను ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి ముగ్గురు సంతానం, గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య జరుగుతున్న గొడవలతో విసిగిపోయి మనస్థాపానికి గురై, ఈనెల 23న రామేశ్వర్ పల్లి చెరువులో దూకగా ఆదివారం ఉదయం చెరువులో మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



## క్రీడాకారులకు చేయూత.

భిక్కనూరు అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి)
భిక్కనూరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్నటువంటి క్రీడా మైదానం గడ్డితో ఉండడంవల్ల, క్రీడాకారులు ప్రాక్టీస్ కి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గమనించిన శ్రీరామ్ వెంకటేష్ క్రీడా మైదానం శుభ్రం చేయడానికి సహకరించి ఆదివారం రోజు మైదానాన్ని శుభ్రం చేయించి చదును చేయించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు శ్రీరామ్ వెంకటేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## ఇస్రో సందర్శనకు విద్యార్థిని ఎంపిక

రామారెడ్డి అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి)
జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇస్రో సందర్శన ఎంపిక పోటీల్లో జిల్లా పరిషత్ గిద్ద ఉన్నత పాఠశాల విద్యార్థిని నిహారిక సందర్శనకు వెళ్తున్న విద్యార్థి నిహారికకు రామారెడ్డి మండల మాజీ జెడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి శాలువాతో సన్మానించి,ఆర్థిక సాయం అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో గిద్ద గ్రామస్తులు పాల్గొన్నారు.

# గిరిజనులకు పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి

**హక్కు పత్రాలతో పాటు పండ్ల తోటల సాగుకు అనుమతివ్వాలి**

**గిరిజనుల హక్కుల్ని కాల రాస్తే సహించేది లేదు**

**సిపిఎం కొత్త నరసింహులు**



భిక్కనూరు అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి)
జిల్లాలోని రాజంపేట మండలం పీజీ తండా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గిరిజన రైతులతో కలిసి 2024 సంవత్సరానికి ముందు వారి వారసత్వంగా వారి తాతలు కవులు పట్టుకొని జీవనం సాగించిన భూమిని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు మాట్లాడుతూ.. ఇక్కడ గిరిజనులు భూమిని చదును చేస్తున్న సమయంలో పోడు భూముల హక్కు పత్రాలు ఇవ్వకుండా 20 మంది గిరిజనులపై అక్రమ కేసులు బనాయించి బైండోవర్లు చేస్తూ, కోర్టుల చుట్టూ తిప్పుతూ, ఫారెస్ట్ అధికారులు గిరిజన రైతులను వారి కుటుంబాలను ఆగం చేస్తున్నారని, ఆ భూముల్లో తుమ్మలపల్లి మైసమ్మ గుడి తో పాటు ప్రతి సంవత్సరం జరిపే పీర్ల గుడి ఉందని, గిరిజనులను దేవుని మొక్కుకునే అవకాశం కూడా లేకుండా చేస్తున్నారని విమర్శించాడు. అడవిని నరికి వన్యప్రాణులను ఇబ్బంది పెడుతూనే, లేనిపోని సాకులు చెప్పి కేసులు పెడుతున్న ఫారెస్ట్ అధికారులు జిల్లా అధికారులు వెంటనే అటవీ హక్కుల చట్టం ప్రకారం వారికి హక్కు పత్రాలు ఇచ్చి ఉపాధి లేకుండా చేసిన వారి కుటుంబాలకు ఆ భూముల్లో పండ్లతోటలతో పెట్టుకోవడానికి అనుమతి ఇవ్వాలని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఎన్నికల ముందు అధికారంలోకి రాగానే హక్కు పత్రాలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయకుండా గిరిజన రైతులను, మహిళలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శించాడు. జోగ్రామ్ గుట్ట తండా, పీజీ తాండ ప్రాంతాల్లో అరాచక వాదిగా వ్యవహరిస్తున్న బాబాను వెంటనే సస్పెండ్ చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.గిరిజనుల పట్ల వివక్ష చూపించి వారి హక్కులను కాల రాయాలని చూస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించాడు. ఈ కార్యక్రమంలో బానోత్ రవి, కేలత్ రవి, అంబర్ సింగ్, ప్రేమ్ సింగ్, బి చందర్, రాజు,రవి,భాస్కర్, మౌనిక, శోభా,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# భైరవుడిని దర్శించుకున్న ప్రభుత్వ సలహాదారు ఆర్క వేణుగోపాలరావు



రామారెడ్డి అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి)
శ్రీ కాలభైరవ స్వామి దేవస్థానం ఈసన్నపల్లి- రామారెడ్డి, భైరవ స్వామి దేవస్థానమునకు ఆదివారం అర్క వేణుగోపాలరావు తెలంగాణ ప్రభుత్వ ముఖ్య సలహాదారులు వారి కుటుంబం సమేతంగా స్వామివారిని దర్శించుకుని అభిషేకం మరియు హోమం నిర్వహించి తదుపరి సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ చైర్మన్ కైలాస్ రాజేశ్వరరావు, అర్చకులు శ్రీనివాస్ శర్మ, వంశీ శర్మ, ప్రభురాం చంద్రం కార్యనిర్వాహణాధికారి, లక్ష్మణ్ జూనియర్ అసిస్టెంట్, పోలీస్ సిబ్బంది. రెవెన్యూ సిబ్బంది తాసిల్దార్ ఉమలత, ఆర్ఐ రవికాంత్, స్థానిక ఎస్సై భువనేశ్వర్, రామారెడ్డి జిపిఏ, బానూరి భాస్కర్ రెడ్డి, పాల్గొన్నారు.

## మోపాల్ పోలీసుల ఆధ్వర్యంలో రన్నింగ్, బైక్ ర్యాలీ

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 26 (ప్రజా జ్యోతి)
మోపాల్ ఎస్సై జెడ్ సుస్మిత పోలీసుల ఆధ్వర్యంలో రన్నింగ్, బైక్ ర్యాలీ నిర్వహించారు. నిజామాబాద్ రూరల్ మోపాల్ పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రన్నింగ్, బైక్ ర్యాలీని మోపాల్ గ్రామ రైతువేదిక నుండి మొదలై నర్సింగ్ పల్లి గ్రామపంచాయతీ వరకు నిర్వహించారు. అనంతరం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి, దేశం కోసం, ప్రజల రక్షణ కోసం తాము ఎప్పుడు సిద్ధంగా ఉన్నామని ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్సై జడ్ సుస్మిత పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు, యువత, పిల్లలు, 150 మంది వరకు రన్నింగ్, బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.




## పోలీస్ అమరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా బైక్ ర్యాలీ

నిజామాబాద్ రోజు: అక్టోబర్, 26 (ప్రజా జ్యోతి)
పోలీసులు అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. నిజామాబాద్ రూరల్ జక్రంపల్లి ఎస్సై ఎండి మాలిక్ పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గ్రామ పెద్దలు యువకులు బైక్ ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. అనంతరం ఎస్సై మాట్లాడుతూ.. విధి నిర్వహణలో అమరులైన పోలీసు జవాన్లకు రెండు నిమిషాలు మౌనం పాటించి, వారు చూపించిన ధైర్యసహసాలకు సెల్యూట్ చేస్తూ దేశం కోసం ప్రజల రక్షణ కోసం తాము ఎప్పుడు సిద్ధంగా ఉంటామని ఎస్సై ఎండి మాలిక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎండి మాలిక్ పోలీస్ సిబ్బంది గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలలో కార్యదర్శుల ఇష్టారాజ్యం

**– తప్పుడు నిర్ణయాలతో లక్షల్లో లంచాలు?**

**– ఖాళీ స్థలాలను అమ్ముకుంటున్న కార్యదర్శులు?**

**– అవినీతి సొమ్ములో అధికారులకు వాటా?**

**– పత్త లేని ప్రత్యేక అధికారులు?**

భిక్కనూరు అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి)



ప్రభుత్వాల అనాలోచిత నిర్ణయాలు ప్రజలకు శాపంగా మారాయి. గత ప్రభుత్వం గ్రామ రెవెన్యూ వ్యవస్థను చిందరవందనం చేసి వీఆర్వోలను తొలగిస్తే, ప్రస్తుత ప్రభుత్వం సరైన సమయంలో స్థానిక ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామ పాలన అంతా గ్రామపంచాయతీ కార్యదర్శుల చేతికి వెళ్లి అభివృద్ధికుంటుపడిపోయింది. ప్రతి పనికి కార్యదర్శులపై ఆధారపడడం తప్ప వేరే మార్గం లేకుండా పోయింది. గ్రామపంచాయతీ పాలకవర్గ స్థానంలో ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించినప్పటికీ, గ్రామాల్లో ఏం జరుగుతుంది అని తొంగిచూసిన పాపాన వారు పోలేదు. ఇటీవల కాలంలో ప్రభుత్వం గ్రామాల్లో నూతన గ్రామ పాలన అధికారులు నియమించినప్పటికీ, ఇంకా వారికి కేటాయించిన గ్రామాల్లో పరిస్థితులను అవగాహన చేసుకోలేరు అనేది మరో వాదన. దీంతో గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శులు తమ అధికారాలను ప్రజా ప్రయోజనాల కొరకు కాకుండా తమ స్వార్థం కోసం వాడుకుంటున్న సంఘటనలు వెలుగు చూస్తున్నాయి.ఇలాంటి సంఘటనలు జిల్లా వ్యాప్తంగా ఉన్నప్పటికీ, సంబంధిత శాఖ అధికారులు తెలిసి తెలియనట్లుగా వ్యవహరించడం వెనుక మామూళ్ల పంపకాలేనన్నది ముమ్మాటికి నమ్మలేని నిజం. ఇల్ల నిర్మాణాలు ఎల్ ఆర్ ఎస్, మ్యూటేషన్ తదితర పనులు చక చక జరుగుతున్నాయి ఎందుకంటే, పంచాయతీ పాలకవర్గం అంటే సర్పంచులు, వార్డు సభ్యులు, ఎంపిటిసిలు లేకపోవడం కార్యదర్శులకు, పంచాయతీ అధికారులకు వరంగా మారి,కాసుల పంట పండిస్తోంది. కాబట్టి ముఖ్యంగా గ్రామాల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను, వివాదాస్పద స్థలాలను,యజమానులు అందుబాటులో లేని ప్లాట్లు ఇతర స్థలాలను కార్యదర్శులు తమ అధికారాలను ఉపయోగించి ఇతరుల పేరిట ఆన్లైన్ చేసి అందిన కాడికి దండుకుంటున్నారు. కానీ కార్యదర్శుల పనితీరు కేవలం వారి పై అధికారులకు మాత్రమే వాస్తవంగా కనిపిస్తుంది.అదే ఇక్కడ ట్విస్ట్ ఎందుకంటే పాలకవర్గాలు లేకపోవడం, ప్రత్యేక అధికారులు అడ్రస్ లేకపోవడంతో అవినీతి అధికారులకు వనరులు పెరిగినట్లుగా భావిస్తున్నారు. మండల అధికారులను కాదని పై అధికారులు నేరుగా కార్యదర్శులతో సంబంధాలు పెట్టుకుంటున్నట్లు ఆరోపణ విలువెత్తుతున్నాయి. కార్యదర్శులు చేసే తప్పులను కప్పిపుచ్చేందుకు అధికారులు నానా తంటలు పడుతున్నారు. ఇలాంటి సంఘటనలు కొన్ని ఇటీవల వెలుగు చూసాయి. అందులో ముఖ్యంగా దోమకొండ మండల కేంద్రంలోని ఖాళీగా ఉన్న ప్లాట్లో ఇల్లు ఉన్నట్టుగా కార్యదర్శి ఆన్లైన్ చేయడం, ఆ వెంటనే మరొకరి పేరు తో రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా వివాదానికి తెరలేసింది. ఆన్లైన్ చేసిన సంఘటనలో కార్యదర్శిని పంచాయతీ అధికారులు కాపాడుతున్న తీరు అవినీతి పంపకాలను బహిర్గతం చేస్తుంది. అదే విధంగా బిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి గ్రామంలో సైతం లేని చోట ఇల్లు ఉందని ఎలాంటి నివాస ధ్రువీకరణ లేకుండానే సెక్రటరీ ఆన్లైన్ చేయడం వివాదాస్పదంగా మారింది. పెద్ద మల్లారెడ్డి లో అక్రమంగా ఆన్లైన్ చేసిన ప్లాట్లో మరో వ్యక్తి అనుమతి లేకుండానే ఇల్లు నిర్మాణం చేపట్టాడు. ఇంత జరుగుతున్న అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. ఇంకా ఇంటి నిర్మాణ పనులు యదేచ్ఛగా కొనసాగుతుండడం గమనార్హం. గత బుధవారం బేస్మెంటు, సిమెంట్ బిందెడు చేయడం జరిగినప్పటికీ, పక్కనే ప్రతిరోజు వాటర్ క్యూరింగ్ చేస్తున్న అధికారులు అక్కడికి వెళ్లి పనులని ఆపడానికి భయపడుతున్నారు అంటే అర్థం చేసుకోండి, నోట్ల కట్టల సందులోంచి చూస్తే ఖాళీ ప్రదేశంలో కూడా ఇల్లు వెలిసేలా చేయడం కేవలం కార్యదర్శులకు మాత్రమే చెల్లుతుంది. వారిని కాపాడే దిశగా అధికారులు పడుతున్న పాట్లు వారి అవినీతికి నిలువుటద్దంగా కనిపిస్తున్నాయి.

**- జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్లకుండా**

గ్రామాల్లో కార్యదర్శుల అవినీతి బాగోతం పనితీరుపై వస్తున్న విమర్శలు ఆరోపణలు జిల్లా కలెక్టర్ వరకు వెళ్లకుండా పంచాయతీ అధికారులు జాగ్రత్త పడుతున్నట్లు కిందిస్థాయి అధికారులు గుసగుసలాడుతున్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని కార్యదర్శులు వారిని వెనకేసుకొస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకొని కొరడా జులిపిస్తారో లేక ఈ అవినీతి తంతు ఇలాగే కొనసాగుతుందో వేచి చూడాల్సిందే.



## వివాహ ఆహ్వాన పత్రిక... ఇంటికొక చీర

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 26. (ప్రజాజ్యోతి)

జనగామ గ్రామంలో ప్రతి ఇంటికి వివాహ పత్రిక తో పాటు చీర భావను అందజేశారు. బిబిపేట మండలంలోని జనగామ గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, విద్యాదాత తిమ్మయ్య గారి రజని - సుభాష్ రెడ్డి ల కుమారుడు నిహాంత్ రెడ్డి - హర్షిత వివాహము నవంబర్ 7 హైదరాబాదులోనీ శంషాబాద్లో జరిగే వివాహ పత్రికను జనగామ గ్రామంలో ఆదివారం ఇంటింటికి అందజేశారు. వివాహ పత్రికతో పాటు చీరలను అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ రవీందర్ రెడ్డి, సైదు గారి అశోక్ గౌడ్, జీవన్ రెడ్డి, సిద్ధ రామ్ రెడ్డి, బోదాసు సాయి, నీల స్వామి, అంకన్నగారి సుమన్ గౌడ్, పాత స్వామి తదితరులు పాల్గొన్నారు.